

మెదడుకు.. మేతేనా?

# కరెంట్ మీటర్

**1** చైనా సంపన్నుల జాబితాలో 49.3 బిలియన్ల డాలర్లతో ఆ దేశంలోనే అతి సంపన్నుడిగా జాంగ్ యిమింగ్ నిలిచాడు. అతను స్థాపించిన సంస్థ పేరేంటి?

**2** ఫుట్‌బాల్ ఆటకు సంబంధించి 'బాలన్ డి ఓర్' ప్రతిష్ఠాత్మక పురస్కారం. ఈ ఏడాది ఈ పురస్కారం దక్కించుకున్న ఆటగాడు ఎవరు?

**3** వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ మ్యాచులలో 188 వికెట్లతో అత్యధిక వికెట్లు తీసుకున్న ఆటగాడిగా భారత క్రికెటర్ ఒకరు రికార్డు నమోదు చేశాడు. అతనెవరు?

**4** సుప్రీంకోర్టు 2017లో గోప్యత అనేది ప్రాథమిక హక్కుగా పేర్కొంటూ తీర్పునిచ్చింది. దీనికి కారణమైన వ్యక్తి గతంలో కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. ఆయన అక్టోబర్ 28న మరణించారు. ఆయన ఎవరు?

**5** జననాల రేటు పడిపోతుండటంతో ఓ దేశంలో వేలాదిగా కిండర్‌గార్టెన్స్ బళ్లు మూతపడుతున్నాయనే విషయం ఇటీవల వార్తల్లో ప్రముఖంగా నిలిచింది. అది ఏ దేశం?

**6** ఆంధ్రప్రదేశ్ మహిళాభివృద్ధి సంస్థ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇతర ఏజెన్సీల మద్దతుతో ప్రతి ఏటా జాతీయ స్థాయిలో ఉత్తమ మహిళా సమాఖ్య అవార్డులను ప్రదానం చేస్తారు. ఈ ఏడాదికి ఏ సమాఖ్య ఉత్తమమైనదిగా ఎంపికైంది?

**7** ఇటీవల కేరళలోని ఓ సరస్సులో మరణించిన చేపలు పెద్దమొత్తంలో తేలుతూ ఉండటం పర్యావరణ సమస్యగా పరిణమించింది. స్థానికులను భయాందోళనలకు గురిచేసిన ఈ సంఘటన ఏ సరస్సులో జరిగింది?

**8** ప్రపంచంలోనే అతిపెద్ద భవనాన్ని సౌదీ అరేబియాలో 'సౌదీ విజన్ 2030'లో భాగంగా నిర్మిస్తున్నారు. దీన్ని ఆ దేశపు రాజధాని రియాద్‌లో చేపట్టిన కొత్త నగరం 'న్యూ మురబ్బా'లో నిర్మిస్తున్నారు. ఆ నిర్మాణం ఏది?

**9** థాయ్‌లాండ్‌లో నిర్వహించిన 'మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ – 2024' అందాల పోటీల్లో భారతదేశం తరఫున తొలిసారి విజేతగా నిలిచిన సుందరి ఎవరు?

**10** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో నవంబర్ 11న ఎవరు 51వ ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు?




## జవాబులు

1. బైట్‌డాన్స్
2. స్పెయిన్ ఫుట్‌బాలర్ రోడ్రిగో హెర్నాండెజ్ (రోడ్రి)
3. ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్
4. జస్టిస్ (రిటైర్డ్) కె.ఎస్.పుట్టస్వామి
5. చైనా
6. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల సమాఖ్య
7. కొల్లాం సమీపంలోని అష్టముడి సరస్సు (సముద్ర జలాలతో ఏర్పడింది)
8. ద ముకాబ్
9. పంజాబ్‌లోని జలంధర్‌కు చెందిన రేచల్ గుప్తా (20 ఏండ్లు)
10. జస్టిస్ సంజీవ్ ఖన్నా